# 'ఎంజీఐటీ'లో మహిళాదినోత్సవం

**మణికొండ:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం మహిళాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్‌జీఆర్‌ఐ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ కీర్తి శ్రీనివాశ్రీవాత్సవ, న్యూట్రినిస్ట్ సుచిత్రబోస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ జీవితాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.జయశంకర్, ప్రొఫెసర్‌లు డాక్టర్ డి.విజయలక్ష్మి, డాక్టర్ రవి చంద్ర, కేసీ సబిత, జాన్సి, సృజనలతో పాటు మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




మహిళా దినోత్సవంలో పాల్గొన్న అతిథులు